నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-మెరకముడిదాం : బుధవారం మెరకముడిదాం మండలం గర్భాం సబ్ స్టేషన్ పరిధిలోలో కొత్త బ్రేకర్ అరేంజ్మెంట్ మరియు సబ్ స్టేషన్ మెంటినెన్స్ చేయు కారణంగా గర్భాం సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలు అనగా గర్భాం, పెదమంత్రిపేట, బైరిపురం, నరసయ్యపేట, గొట్టిపల్లి, బుదరాయవలస, కొత్త కర్ర, కొర్లాం, సిరియాల పేట, కుంచిగుమడాం, బిల్లలవలస, ఇప్పలవలస, చినబంటుపల్లి, సింగవరం, పతివాడపేట, వాసుదేవ పురం, బొడందొరవలస, చినమంత్రి పేట, లంకిపేట, చెల్లాపురం, చినరవ్వాం, పెదరవ్వాం, విశ్వనాథపురం, కిలారిపేట గ్రామాలకు ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 4గంటల వరకు కరెంటు సరఫరా నిలిపివేయబడుతుంది కావున ప్రజలందరూ సహకరించగలరని డిఈ త్రినాథ, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమణ తెలియజేశారు.

పేదలకు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3సెంట్లు ఇంటి స్థలం కోసం సీపీఐ పోరుబాట

సీపీఐ విజయనగరం నియోజకవర్గ కార్యదర్శి బుగత అశోక్

విశాలాంధ్ర-విజయనగరం-టౌన్ : కూటమి ప్రభుత్వ ఎన్నికల హామీలో బాగంగా పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు స్థలం, ఇంటి నిర్మాణానికి 5లక్షలు హామీ అమలు చేసే వరకు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పోరుబాట కొనసాగుతుందని సిపిఐ విజయనగరం నియోజకవర్గ కార్యదర్శి బుగత అశోక్ తెలిపారు. మంగళవారం డి.ఎన్.ఆర్ అమర్ భవన్ లో జరిగిన మీడియా సమావేశంలో పేదల ఇంటి స్థలం కోసం సిపిఐ పోరుబాట కార్యక్రమం ప్రచార గోడ పత్రిక విడుదల చేయడం జరిగింది. అనంతరం బుగత అశోక్ మీడియాలో మాట్లాడుతూ గత ప్రభుత్వం జగనన్న కాలనీల నిర్మాణం కేవలం 1 సెంటు స్థలంలో ఇండ్లు నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేసుకోవలన్న షరతులకు బయపడి అధిక వడ్డీలకు అప్పు తెచ్చి ఇంటి నిర్మాణం పూర్తి కాకుండానే ఇండ్లును కోల్పోవలసి వచ్చిందన్నారు. గత ప్రభుత్వం ఇచ్చే 1 లక్ష 80 వేల రూపాయలకి ఇంటి స్థలం, నిర్మాణ వ్యయం సరిపోదని నూటికి తొంబైశాతం ప్రజలు నిర్మాణం చేసుకోలేక పునాదులు వేసుకుని మరల ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం కోసం లబ్ధిదారులు ఎదురు చూస్తున్నారన్నారు. ఇసుక, ఇటుక, ఇనుము, సిమెంటు మొదలైన ఇంటి నిర్మాణ సామాగ్రి వ్యయం అమాంతం పెరగడం ఇంటి నిర్మాణం చేసుకోలేకపోయారని తెలిపారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలో కూటమి ప్రభుత్వం నిర్ణయం చేసింది. ఇప్పుడు మళ్ళీ కొత్తగా రీసర్వే చేయాలని, ఇల్లు నిర్మాణం చేయని పట్టాలు రద్దు చేయాలన్న నిర్ణయాన్ని సిపిఐ ఖండిస్తుందన్నారు. అలాంటి దుర్మార్గమైన నిర్ణయాలు చేయడం వలన చాలామంది లబ్ధిదారులు ఇళ్ళు కోల్పోతారన్నారు. దినసరి కూలీకి పోయి జీవనం సాగిస్తున్న సామాన్య, పేద, మధ్య తరగతి ప్రజలు సొంతంగా ఇంటి నిర్మాణం చేసుకోవాలంటే ఒక జీవిత కాలం సరిపోవడం లేదన్నారు. ప్రభుత్వాలు మారుతున్న జీవితంలో సొంతింటి కల నెరవేర్చుకోవాలన్న సంకల్పం సాకారం కాక అధికారులు, పాలక ప్రభుత్వాల చుట్టూ కాళ్ళు అరిగేలా తిరుగుతున్నా ఫలితం దక్కడంలేదన్నారు. గత ప్రభుత్వంలో ఇంటి స్థలం పక్కా గృహం మంజూరయ్యి కట్టుకొని లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం పట్టణాల్లో 2 సెంట్లు గ్రామాల్లో 3 సెంట్లు ఇంటి స్థలం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు భారత

కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పేదల పక్షాన నిలబడి దశల వారీగా పోరాటాలు చేస్తుంది అని తెలిపారు. ఈనాటి నుండి సిపిఐ నాయకత్వం నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలకు రావడం జరుగుతుందని సొంత ఇల్లు లేని వాళ్ళకి అర్జీలు రాయడం జరుగుతుందన్నారు. ఆ అర్జీలను లబ్దిదారులతో కలిసి వెళ్ళి జిల్లా కలెక్టర్ కు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలంతా జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ కస్పా శాఖ కార్యదర్శి ఎస్ రంగరాజు, మార్బ్ నగర్ శాఖా కార్యదర్శి అప్పరుబోతు జగన్నాధం, బలిజివిధి శాఖా కార్యదర్శి పొందూరు అప్పలరాజు, శాంతి నగర్ శాఖా కార్యదర్శి చిల్లా చిట్టిబాబు రెడ్డి, సిపిఐ విజయనగరం నియోజవర్గ సమితి నాయకులు పొడుగు రామకృష్ణ, వెలగాడ రాజేష్, పి. గౌరీ శంకర్, బూర వాసు తదితరులు హాజరయ్యారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షా కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-శృంగవరపుకోట రూరల్ : ఆర్యవైశ్య యువజన సంఘం ఎస్.కోట మండల శాఖ ఆధ్వర్యంలో ఎస్ కోట మండలం వెంకటరమణ పేట గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు పదవ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులకు పరీక్షకు సంబంధించిన పరీక్ష కిట్లను పంచడం జరిగింది. ఈకార్యక్రమంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పచ్చిపులుసు ఈశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని, పాఠశాలకు గురువులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు మరియు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు హెచ్ నానాజీ జిల్లా జాయింట్ సెక్రెటరీ బాలనాగు శ్రీనివాస్ మండల కార్యదర్శి పూసర్ల రవికుమార్ వాసవి క్లబ్ ప్రతినిధులు జిల్లా గవర్నర్ కుసుమంచి వెంకట్రావు యూత్ ఎస్.కోట కార్యదర్శి సురేష్ కుమార్ మెగా ఎస్.కోట అధ్యక్షులు పి.అప్పారావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పాడి రైతులకు పసు కిసాన్ క్రెడిట్ కార్డులు అందాలి

జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వై. వి. రమణ

విశాలాంధ్ర-లక్కవరపుకోట: అర్హులైన పాడి రైతులందరికీ పశు కిసాన్ క్రెడిట్ కార్డులు అందాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్. వై.వి.రమణ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని పశు వైద్య చికిత్స ఆలయమునకు ఆకస్మిక తనిఖీ నిర్వహించిన సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాడి రైతులకు అందుతున్న సేవలపై రైతులను అడిగి తెలుసుకున్నామన్నారు. పశువైద్యశాల వైద్యాధికారి డాక్టర్ కోరాడ గాయత్రి నిర్వహిస్తున్న ఆసుపత్రి రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమాన్ని వేగవంతం చేసి ఈ నెలాఖరులోపు పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు, పశు నష్టపరిహార పథకం ద్వారా జిల్లాలో 325 రైతులకు 11 కోట్ల రూపాయల నష్టపరిహారం అందించడమైనదని తెలియజేశారు, ఉపాధి హామీ పథకం ద్వారా పశుగ్రాసాన్ని 10 పది నుంచి 50 సెంట్లు వరకు భూమిలో పెంచుకోవచ్చని తెలిపారు, మంజూరు అయిన మినీ గోకులాల నిర్మాణ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు, రానున్న వేసవిలో పాడి రైతులు పశు సంరక్షణలో తీసుకోవలసిన జాగ్రత్తల పై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పశు వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ కోరాడ గాయత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 15న స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర

నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : ఈనెల 15న స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా బాబా మెట్ట, దేవి పార్కులో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు విజయనగరం నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమం పేరిట పరిశుభ్రతపై ప్రజలకు విస్తృత అవగాహన, చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. ఇందులో భాగంగా గత నెల మూడవ శనివారం కోట వద్ద భారీ మానవహారం, సామూహిక రహదారుల పరిశుభ్రత కార్యక్రమాలు వంటివి చేపట్టామన్నారు. ఈనెల 15వ తేదీన బాబా మెట్టలో ఉన్న దేవి పార్కు వద్ద స్వచ్ఛాంధ్ర,స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా మూడు రోజులపాటు ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపడుతున్నామన్నారు. కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశాలతో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి మంగళవారం బిపిఎం హైస్కూల్లో విద్యార్థులకు పరిశుభ్రత కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. అలాగే డోర్ టు డోర్ చెత్త సేకరణ తడి చెత్త, పొడి చెత్త వర్గీకరణ వంటి విషయాలపై వివరించారు. దేవి పార్క్ వద్ద నిర్వహించనున్న కార్యక్రమంలో మూడు స్టాల్స్ ను ఏర్పాటు చేస్తున్నట్లు కమిషనర్ ఈ సందర్భంగా తెలిపారు. రీసైకిల్, రెడ్యూస్, రియూజ్ పట్ల ప్రజలకు సంపూర్ణ చైతన్యం తీసుకువచ్చేందుకు శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అలాగే వర్మీ కంపోస్ట్, హెరామ్ కంపోస్ట్, ఆన్ సైట్ కంపోస్టులను ప్రోత్సహించే దిశగా ప్రజలను అవగాహన కల్పిస్తామన్నారు.

బాడీ బిల్డింగ్ పోటీల్లో పతకాలు సాధించిన రాజేష్

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: ఇటీవల జరిగిన జూనియర్ జాతీయ శరీర సౌష్టవ పోటీలు శ్రీకాకుళంలో జరిగాయి ఆంధ్రప్రదేశ్కు చెందిన జూనియర్ల లో నగరానికి చెందిన ఏ రాజేష్ ప్రథమ స్థానంలో విజేతగా నిలిచారు విజేతలకు ఆంధ్రప్రదేశ్ బాడీ బిల్డర్స్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ వి .విజయకుమార్ సెక్రటరీ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

నాసాకు నారాయణ స్కూల్ విద్యార్థులు ఎంపిక

అంతరిక్షంలో మానవజీవితానికి మద్దతుపై బొబ్బిలి

విశాలాంధ్ర-బొబ్బిలి : నారాయణ పాఠశాల విద్యార్థులు స్వయంగా రూపొందించి నాసాకు పంపిన ప్రాజెక్టు ఉత్తమ ప్రాజెక్టుగా నాసా చే ఎంపిక చేయబడినదని ఏజి యం.శివరం తెలియచేశారు. బొబ్బిలి నారాయణ స్కూల్ నుంచి లివ్ ఇన్ హెల్త్ స్పేస్ అనే ప్రాజెక్టును పంపిన విద్యార్థులు నిత్యశ్రీ, చందన హర్షిణి (9వ తరగతి), లేఖ్య శ్రీ(8వ తరగతి) లోహిత్ లక్ష్మి నారాయణ, లక్ష్మి శ్రీనివాస(7వ తరగతి)లను డీజీఎం హనుమంతరావు ఆర్.ఐ.రాజేష్, కోఆర్డినేటర్ జై వెంకట్, ప్రధానోపాధ్యాయులు ఎస్.త్రినాథరావు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన దేశ భవిశ్యత్తుకు పునాదులుగా ఉన్న యువతలో స్పేస్ టెక్నాలజీలో భాగం అయిన హైడ్రోఫోనిక్స్‌తో అతి తక్కువ కాలంలో అతి తక్కువ ఖర్చుతో తయారయ్యే ఆహార పదార్థాలను తయారు చేయడంలో అవగాహన కల్పించడం మానవాలకి ఉపయోగపడే సాంకేతిక అవసరాలను ప్రజలుకు తెలపడం తద్వారా శాస్త్ర వేత్తగా తీర్చి దిద్దడంలో విద్యార్థి దసనుంచే వారిలో సృజనాత్మకతను వేలికి తీయడమే నారాయణ విద్యాసంస్థల లక్ష్యమని తెలిపారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఏఐటియుసి జిల్లా కార్యదర్శి దేగల అప్పలరాజు డిమాండ్

విశాలాంధ్ర-జామి : మధ్యాహ్న భోజన నిర్వాహకులు అనేక కష్టాలు పడి భోజనాలను వండి వడ్డిస్తున్నారని, కానీ ప్రభుత్వం మాత్రం వారికష్టాలను గుర్తించడం లేదని ఏఐటీయుసి జిల్లా కార్యదర్శి దేగల అప్పలరాజు అన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన పథక నిర్వాహకుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా సమితి(ఏఐటీయుసి) పిలుపు మేరకు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ధర్నాలో పాల్గొన్న దేగల అప్పలరాజు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. కనీస వేతనంను రూ.10వేలు ఇవ్వాలన్నారు. నిర్వాహకులపై రాజకీయ వేదింపులు అపాలన్నారు. వంటలకు మౌళిక సదుపాయాలను కల్పించడమేకాకుండా మెస్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేసారు. నిర్వాహకులకు 3జతల కాటన్ బట్టలను ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో నిర్వాహకుల సంఘం నేతలు కె.రమణమ్మ, బి.రామలక్ష్మి, జి. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అనంతరం తహాశీల్దార్ ఐ. కృష్ణలతకు వినతి పత్రాన్ని అందజేసారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న నలుగురి అరెస్ట్

విశాలాంధ్ర-రాజాం : రాజాం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నిన్న, ఈరోజు ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆర్. జైభీమ్, అక్రమంగా మద్యం అమ్మకాలను నిరోదించే చర్యలలో భాగంగా పలుచోట్ల బెల్ట్ షాపులపై మెరుపు దాడులు చేసి మొత్తం నాలుగురి (4) పై కేసులు నమోదు చేయడమైనది. వారిలో సంతకవిటి మండలంలో కాపుశెట్టి హేమ శంకర్రావు, వంగర మండలంలో గెంబలి శ్రీను మరియు రాజాం మండలంలో ఇద్దరిని మల్ల మురళి, గర్భాపు రాణి మొత్తం నలుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్దనుండి 52 మద్యం సీసాలు సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేయడమైనది.ఈ సందర్భంగా సీఐ జైభీమ్ మాట్లాడుతూ గ్రామాలలో ఎవరైనా గాని అక్రమంగామద్యం అమ్మకాలు చేసినా, గ్రామాలలో గొలుసు దుకాణాల నిర్వహణకు వేలం పాటలు నిర్వహిస్తున్నా అటువంటి వారిపై కూడా కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ బెల్ట్ షాపుల గురించి గానీ, గ్రామాలలో వాటికి సంబంధించిన వేలంపాటలు గానీ నిర్వహిస్తున్నట్లయితే ఎక్సైజ్ డిపార్ట్మెంట్‌కి సమాచారం ఇవ్వవలసిందిగా కోరడమైనది, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా ఉంచబడతాయని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమం ఎక్సైజ్ ఎస్.ఐ. మాన్యాలు సిబ్బంది పాల్గొన్నారు.

మహేంద్ర ఆసుపత్రి వైద్యశిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-జామి : మండల కేంద్రమైన జామిలో మంగళవారం విజయనగరంకు చెందిన మహేంద్ర హాస్పటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈశిబిరంలో వైద్య నిపుణులు డా. మహేంద్రగిరి, డా. బి. ప్రశాంతి, కోరాడ రవికుమార్. కె. జైశంకర్ కృష్ణలు రోగులకు తమ వైద్య సేవలను అందించారు. మొత్తం 146మంది రోగులు ఈశిబిరంలో తనిఖీలు నిర్వహించుకున్నారు. రోగులకు అవసరమైన మందులను ఉచితంగా అందజేసారు. అలాగే బిపి, సుగర్, ఇసిజి పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో రెడ్‌క్రాస్ లైఫ్ మెంబర్ బాలమురళి , అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుకు అత్యవసర చికిత్స ఉచితం

సూపరిండెంట్ హరిబాబు

విశాలాంధ్ర-రాజాం:గుండె జబ్బుల మరణాలను నివారించేందుకు రాజాం ఏరియా ఆసుపత్రిలో అత్యవసర చికిత్స అందిస్తున్నామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కరణం హరిబాబు మంగళవారం తెలిపారు. గుండెపోటు వచ్చిన వ్యక్తికి ప్రాథమిక పరీక్షలు నిర్వహించి మొదటి గంటలోపే రూ.45వేలు విలువైన టెనెక్టిప్లస్ ఇంజెక్షన్‌ను ఉచితంగా అందించుతామన్నారు. ఆసుపత్రిలో ఈఇంజెక్షన్లు అందుబాటులో ఉన్నాయన్నారు.

మండలంలో ఆర్డీఓ పర్యటన

విశాలాంధ్ర-భోగాపురం : మండలంలో ఆర్డీవో దాట్ల కీర్తి మంగళవారం రెవెన్యూ గ్రామాల్లో పర్యటించారు. మండలంలో సమస్యలపై అధికారులతో చర్చించారు. భీమిలి మండలం అన్నవరం రెవిన్యూలో నిర్మిస్తున్న ఓబరేయ్ హెూటల్‌కు నిర్మాణ సామాగ్రి వెళ్లేందుకు తమ భూముల్లో నుంచి వెళ్లకుండా కంచేరు రెవెన్యూ పరిధిలోని రైతులు అడ్డుకున్నారు. ఈ రైతులకు ఆర్ డి ఓ నచ్చజెప్పి వాహనాలు వెళ్లే విధంగా వారితో మాట్లాడారు. అలాగే బైరెడ్డిపాలెం గ్రామంలో అప్రోచ్ రోడ్డు నిర్మాణంలో పాఠశాల తొలగించాల్సి వచ్చింది. పాఠశాలను కొత్తగా నిర్మించడానికి స్థలాన్ని పరిశీలించాలని సర్వే శాఖ అధికారులకు సూచించారు. విమానాశ్రయంలో మూడు గ్రామదేవతల ఆలయాలు పోవడంతో వాటిని కొత్తగా నిర్మించేందుకు స్థలాన్ని కూడా సేకరించాలని ఆర్డీవో తెలిపారు. తహసీల్దార్ ఎం.సురేష్, వీఆర్వో కే.నారాయణస్వామి నాయుడు, సచివాలయ సర్వేయర్ కిరణ్ గ్రామస్తులు బైరెడ్డి యర్రప్పల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

32మంది గర్భిణీలకు ఆరోగ్య తనిఖీలు

వైద్యాధికారిణి ఏ.ధరణి

విశాలాంధ్ర-వేపాడ : మండల కేంద్రమైన వేపాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 32 మంది గర్భిణీలకు ఆరోగ్య తనిఖీలు చేయడం జరిగిందని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి ఏ. ధరణి తెలిపారు. ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ కార్యక్రమంలో భాగంగా వివిధ గ్రామాల నుండి వచ్చిన గర్భిణీలకు ఈ తనిఖీలు చేయడం జరిగిందని అన్నారు. అలాగే బానాది గ్రామానికి చెందిన శ్రీ సత్య సాయి సేవ భజన మండలి వారు ఏర్పాటుచేసిన భోజనాలను గర్భిణీలకు అందించారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ పి ఆంజనేయులు, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

మార్చి 17 నుండి 31 వరకు 10వ తరగతి పరీక్షలు

- జిల్లాలో 119 కేంద్రాల్లో హాజరు కానున్న 23,765 మంది విద్యార్థులు
- ఎక్కడా కాపీయింగ్ జరగకుండా చర్యలు తీసుకోవాలి
- 119 కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలి
- కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : మార్చి 17 నుండి 31 వరకు 10 వ తరగతి రెగ్యులర్ వారికీ, 17 నుండి మార్చ్ 28 వరకు ఓపెన్ స్కూల్స్ విద్యార్థులకు 10 వ తరగతి పరీక్షలు ఉదయం 9.30 నుండి 12.45 వరకు జరుగుతాయని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. రెగ్యులర్, ప్రైవేటు కలిపి జిల్లాలో 119 కేంద్రాల్లో 23,765 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. ఓపెన్ స్కూల్స్ నుండి రెగ్యులర్ 460, ప్రైవేటు 154 మొత్తం 614 విద్యార్థులకు గానూ 27 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈపరీక్షలు కట్టుదిట్టంగా, ఎక్కడా కాపీ జరగకుండా నిర్వహించాలన్నారు. పది పరీక్షలపై కలెక్టర్ ఛాంబర్‌లో ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేసారు. ప్రతి కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్‌ను, డిపార్ట్మెంటల్ అధికారిని నియమించాలని, 7 ఫ్లయింగ్ స్కాడ్ లను ఏర్పాటు చేయాలనీ సూచించారు. అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుచేయాలని, జెరాక్ష్, కేంద్రాలను, నెట్ సెంటర్లను మూసి వేయాలని తెలిపారు. ప్రశ్నాపత్రాలను నిల్వ ఉంచుటకుగానూ విజయనగరం, గజపతినగరం చీపురుపల్లి, ఎస్.కోట పోలీస్ స్టేషన్లలో కస్టడీ ఏర్పాట్లను చేయాలన్నారు. జిల్లా స్థాయిలో ఒక స్ట్రాంగ్ రూమ్ డి.ఆర్.ఓ ఆధ్వర్యంలో ఉండాలన్నారు. 9 రూట్‌లను ఏర్పాటు చేసి ఈ.ఓ.పి.ఆర్.డి లేదా డిప్యూటీ తహసిల్దార్‌లను రూట్ ఆఫీసర్లుగా నియమించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని విద్యుత్ అధికారులకు, తాగునీరు, పారిశుధ్యం ఏర్పాటు చేయాలనీ మున్సిపల్ కమీషనర్లకు, డి.పి.ఓకు ఆదేశించారు. విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా పరీక్షల సమయంలో అవసరమగు బస్సులను నడపాలని ఆర్.టి.సి వారికీ తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులను నిర్వహించి అత్యవసర మందులను సిద్ధంగా ఉంచాలని డి.ఎం.హెచ్.ఓకు సూచించారు. పరీక్షల పర్యవేక్షణ కు మండల స్థాయిలో నున్న గజెటెడ్ అధికారులను వేయాలని, అన్ని కేంద్రాలను ప్రతి రోజు సందర్శించి, ప్రశాంతంగా పరీక్షలు జరిగేలా ప్రతి ఒక్కరూ చూడాలని ఆదేశించారు. ఈసమావేశంలో డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి, డి.ఈ.ఓ మాణిక్యం నాయుడు, డి.ఎం.హెచ్.ఓ డా. జీవన రాణి, ఆర్.టి.సి, పోలీస్, విద్యుత్ శాఖల అధికారులు, ఆర్.ఐ.ఓ, పోస్టల్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సీతం కళాశాలలో ముగిసిన జీవిత నైపుణ్య తరగతులు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం కళాశాలలోమేజిక్ బస్ ఫౌండేషన్ 'జీవిత నైపుణ్య కార్యక్రమ తరగతులు' అనే కార్యక్రమం ఏడు రోజులపాటు పూర్తిచేసుకుని మంగళవారంతో ముగిసింది. ఈకార్యక్రమంలో వక్తగా మెజిక్ బస్ ఫౌండేషన్ తరపున అనూషా, డిగ్రీ (బీ.బీ.ఏ), పీజీ(ఎమ్.బీ.ఏ) విద్యార్థులను వ్యక్తిగత, విద్యాసంబంధమైన, వృత్తిపరమైన సవాళ్లను సమర్థవంతంగా నావిగేట్ చేయడంలో సహాయపడే అవసరమైన జీవిత నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చారు. ఈ తరగతుల ద్వారా విద్యార్థులకు కమ్యూనికేషన్, డెసిషన్ మేకింగ్, క్రిటికల్ థింకింగ్, సమస్య-పరిష్కారం, భావోద్వేగ మేధస్సు, నాయకత్వం, ఆర్థిక అక్షరాస్యత వంటి సామర్థ్యాలను అభివృద్ధి చేయడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ తరగతుల్లో మంచి ప్రతిభను కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులను, ప్రశంసాపత్రాలను అందజేసారు. ఈసందర్భంగా సీతం కళాశాల డైరెక్టర్ ఎం.శశిభూషణ్‌రావు మాట్లాడుతూ జీవిత నైపుణ్యాల శిక్షణ, విద్యార్థులలో అవసరమైన సాఫ్ట్ స్కిల్స్, వ్యక్తిగత అభివృద్ధిని పెంపొందించడం ద్వారా సమతుల్య, విజయవంతమైన జీవితాన్ని గడపవచ్చన్నారు. సీతం కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు మల్టీ టాస్కింగ్ నైపుణ్యం, పోటీ పరీక్షలకు సంబంధించిన పరిజ్ఞానం అందిస్తాయన్నారు. కళాశాల అందిస్తున్న సేవలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. ఈసందర్భంగా డిపార్ట్మెంట్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ హెచ్.ఓ.డీ డాక్టర్ యస్ వరూధిని మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులు ద్వారా విద్యార్థులకు ఉద్యోగ ఇంటర్వ్యూలపై, కార్యాలయ మర్యాదలు మరియు వృత్తిపరమైన వృద్ధి కోసం వారిని సిద్ధం చేయడానికి ఉపయోగపడు తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిపార్ట్మెంట్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ అద్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో జిల్లా టాప్

- పిజిఆర్ఎస్‌లో జిల్లాకు రెండో స్థానం
- రెవెన్యూ వినతుల్లో 93.28 శాతం పరిష్కారం
- జిల్లా యంత్రాంగం కృషికి విశేష గుర్తింపు

విశాలాంధ్ర-విజయనగరం: ప్రజల సమస్యల పరిష్కారంలో జిల్లా అధికారులు చూపించిన కృషికి తగిన ఫలితం దక్కింది. రెవెన్యూకు సంబంధించిన సమస్యలతోపాటు, ఇతర గ్రీవెన్స్ సమస్యలను పరిష్కరించడంలో విజయనగరం జిల్లా రాష్ట్రంలోనే రెండో స్థానంలో నిలిచింది. పిజిఆర్ఎస్‌తో పాటు, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ఫిర్యాదులపై జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశాల మేరకు, జిల్లా అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవడంతో రాష్ట్రస్థాయిలోనే మంచి గుర్తింపు లభించింది. ఫ్రీహెూల్డ్ పట్టాల వెరిఫికేషన్ సైతం 99.49 శాతం పూర్తిచేసి ఇతర జిల్లాలకంటే ముందంజలో ఉంది. అలాగే ఫ్రీహెూల్డ్ డేటాను 99.17 రిజిష్టర్ చేసి ఆదర్శప్రాయంగా నిలిచింది. సిసిఎల్ఏ జయలక్ష్మి అమరావతి నుంచి మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాకు అగ్రస్థానం దక్కింది. కలెక్టర్ అంబేద్కర్ నిరంతర పర్యవేక్షణ, జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ కృషి ఫలితంగా జిల్లాలో గ్రీవెన్స్‌కు వచ్చిన చాలా సమస్యలు పరిష్కారం అయ్యాయి. రెవెన్యూ సదస్సుల సమయంలో క్షేత్రస్థాయిలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. రెవెన్యూకు సంబంధించి గత ఏడాది డిసెంబరు 6 నుంచి ఇప్పటివరకు 6,138 వినతులు రాగా, వీటిలో 5,726 వినతులకు పరిష్కారం చూపించి, 93.28శాతం సమస్యలను పరిష్కరించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో డివిజన్ వారీగా కూడా జిల్లాలోని రెవెన్యూ డివిజన్లకు మంచి ర్యాంకులు లభించాయి. రాష్ట్రంలోని మొత్తం 77 రెవెన్యూ డివిజన్లకు గానూ, 97.60 శాతం సమస్యలను పరిష్కరించి బొబ్బిలి రెవెన్యూ డివిజన్ రాష్ట్రంలోనే రెండో స్థానంలో నిలవగా, 93.23 శాతంతో చీపురుపల్లి డివిజన్ 9, 91.45 శాతంతో విజయనగరం డివిజన్‌కు 10వ ర్యాంకు సాధించాయి. వివిధ స్థాయిల్లో నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ (ప్రజా వినతుల పరిష్కార వేదిక)కు వచ్చే వినతుల పరిష్కరంపై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. కొన్ని జఠిల సమస్యల పరిష్కారానికి కలెక్టర్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి, సమస్య పరిష్కారానికి చొరవ చూపిస్తున్నారు. తమ పర్యటనల సందర్భంగా ప్రజల నుంచి వినతులను స్వీకరించి, అక్కడికక్కడే పరిష్కారం చూపిస్తున్నారు. దీంతో గ్రీవెన్స్ సమస్యల పరిష్కారంలో కూడా విజయనగరం జిల్లాలో అగ్రపథంలో ఉంది. గతేడాది జూన్ 15 నుంచి ఇప్పటివరకు జిల్లాలో పిజిఆర్ఎస్‌కు 21,318 వినతులు రాగా, వీటిలో 18,882 సమస్యలకు పరిష్కారం చూపడం ద్వారా 88.57 శాతంసాధించి రాష్ట్రంలోనే ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ విషయంలో విజయనగరం రెవెన్యూ డివిజన్ 7వ స్థానంలో, బొబ్బిలి డివిజన్ 17వ, చీపురుపల్లి డివిజన్ 26వ స్థానంలో నిలిచాయి.

ఫిర్యాదుదారుల సంతృప్తే ముఖ్యం : కలెక్టర్

ప్రజలనుంచి వచ్చే వినతుల పరిష్కారంలో అధికారులు మరింత శ్రద్ధ చూపించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోరారు. వచ్చిన ప్రతి వినతికీ నాణ్యతతో కూడిన పరిష్కారాన్ని చూపించాలని సూచించారు. సాధ్యమైనంతవరకు రీ ఓపెన్ అవ్వకుండా, ఫిర్యాదు దారుడిని సంతృప్తి పరచాలని చెప్పారు. ఫిర్యాదితో మాట్లాడి, వారి సమస్యను పూర్తిగా తెలుసుకొని, వారు శతశాతం సంతృప్తి చెందే విధంగా పరిష్కరించాలని సూచించారు. సమస్యలను పరిష్కరించడంలో ప్రస్తుతం యంత్రాంగం చూపిస్తున్న చొరవను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత శ్రద్ధ చూపించి

గంజాయితో పట్టుబడ్డ ముగ్గురు వ్యక్తుల అరెస్టు

విశాలాంధ్ర-గంట్యాడ : విజయనగరం జిల్లా గంట్యాడ మండలం గంట్యాడ పోలీస్ స్టేషన్ పరిధిలో విశాఖపట్నం నుంచి రాయపూర్ వెళ్లే గ్రీన్ ఫీల్డ్ హైవేపై తామరపల్లి జంక్షన్ ఫ్లై ఓవర్ పై గంజాయి కలిగి ఉన్న ముగ్గురు వ్యక్తులను గంట్యాడ డిప్యూటీ తహసిల్దార్ మరియు ఇద్దరు వ్యక్తుల సమక్షంలో గంట్యాడ ఎస్ఐ సాయి కృష్ణ మరియు సిబ్బంది అదుపులోనికి తీసుకొని వారి వద్ద నుండి ఒక్కొక్కరి దగ్గర 200 గ్రాములు చొప్పున 600 గ్రాములు గంజాయి రెండు మోటారు సైకిళ్ళు మూడు సెల్ ఫోన్లు సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేయడమైనది గంట్యాడ ఎస్సై సాయి కృష్ణ తెలిపారు.

పుట్టినరోజు సందర్భంగా అల్పాహారం పంపిణీ

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : ఉడా కాలనీలో ఆంజనేయ స్వామి గుడి దగ్గరలో ఉన్న సారథి వెల్ఫేర్ అసోసియేషన్ హాస్టల్లో ఉంటున్న వారికి దత్తిరాజేరు మండలం ఇంగిలాపల్లి గ్రామానికి చెందిన నడుపూరు సత్యంనాయుడు(మాజీ మనసబు) మనవరాలు నడుపూరు సాయి మంజుల 11వ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం కుటుంబ సమేతంగా వెళ్లి సుమారుగా 25మంది పిల్లలకు అల్పాహారం అందజేశారు.

ప్రతి రైతు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య పొందాలి

వ్యవసాయ అధికారి శిరీష

విశాలాంధ్ర-బాడంగి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో వ్యవసాయ సేవలను సులభతరం చేసే పారదర్శకంగా రైతులకు అందించుట కోసం ప్రతి రైతుకు ఒక ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య అందిస్తుందని, ఆసంఖ్యను ప్రతి రైతు పొందాలని వ్యవసాయ అధికారి శిరీష కోరారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా బాడంగి మరియు తెంటువలస గ్రామాల్లో ఆమె గ్రామ సభలను మంగళవారం నిర్వహించారు. భూమి గల ప్రతి రైతు ఒక ప్రత్యేక విశిష్ట గుర్తింపు చేపడుతున్న అభివృద్ధి, ప్రభుత్వ పథకాలు సబ్సిడీలు ఇతర వ్యవసాయ సేవలను పొందడానికి ఈ సంఖ్య ఆధారిక గుర్తింపుగా పనిచేస్తుందని అన్నారు. గ్రామంలో గల రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించి రైతు గుర్తింపు సంఖ్య పొందవచ్చునని అన్నారు. దీనికోసం రైతు ఆధార్ నెంబరు ఆధార్ అనుసంధారిక ఫోన్ నెంబరు అలాగే భూమి రికార్డు వివరాలు తీసుకొని గ్రామంలో రైతు సేవ సిబ్బందిని కలవాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో, గ్రామ రైతులు, సిబ్బంది జయలక్ష్మి, శరత్, మురళి మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

హత్యకు గురైన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ప్రసాద్ తల్లిదండ్రులను ఎమ్మెల్యే బేబీ నాయన పరామర్శ

విశాలాంధ్ర-బొబ్బిలి : నియోజకవర్గ పరిధిలో తెర్లాం మండలం నెమలాం గ్రామ శివారులో హత్యకు గురైన సాఫ్ట్ వేర్ ఉద్యోగి కోనారి ప్రసాద్ భౌతిక కాయాన్ని బాడంగి ప్రభుత్వ ఆసుపత్రికి పోలీసులు తరలించగా ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) ఆసుపత్రికి చేరుకుని, డాక్టర్లతో మాట్లాడి త్వరితగతిన పోస్టుమార్టం పూర్తిచేసి తల్లిదండ్రులకు అప్పగించాలని ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. అలాగే, ప్రసాద్ తల్లిదండ్రులతో మాట్లాడి వారిని ఓదార్చారు. రూరల్ సీఐ కే.నారాయణరావుతో మాట్లాడి హత్యకు పాల్పడిన వారిని వెంటనే పట్టుకుని, కఠినంగా శిక్షపడేలా చెయ్యాలని ఆదేశించారు.. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తో కూడా ఫోన్ లో మాట్లాడి, వీలైనంత త్వరగా నిందితులను అరెస్టు చేయవలసినదిగా కోరారు.

భీమసింగి సుగర్స్ కార్మికులకు పీఎఫ్, గ్రాట్యూటీ చెల్లించాలి : భీశెట్టి

జేసీ సేదు మాధవ్‌కి వినతిపత్రం ఇచ్చిన కార్మిక నాయకులు



విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : భీమసింగి సుగర్ ఫ్యాక్టరీ కార్మికులు, ఉద్యోగులకు పీఎఫ్, గ్రాట్యుటీ యాజమాన్యం చెల్లించక పోవడంతో కార్మికులు,ఉద్యోగుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని వెంటనే వారికి న్యాయం చేయాలని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి,జిల్లా జాయింట్ కలెక్టర్, సుగర్ ఫ్యాక్టరీ చైర్మన్ సేదు మాధవన్ ని కోరారు, యూనియన్ నాయకులతో కలసి మంగళవారం జేసి ని కలసి వారు పడుతున్న ఇబ్బందులు తెలిపారు. సుమారు 280 మంది కార్మికులు, ఉద్యోగుల కు 2020-21 నుండి పిఎఫ్, గ్రాట్యుటీ చెల్లించలేదని,ఫ్యాక్టరీ నీ తెరవక, ఉపాధి లేక కార్మికులను పట్టించుకోకుండా వదిలేస్తే ఎలా అని ఆవేదన వ్యక్తంచేశారు. కార్మికుల తరపున వారికి న్యాయం జరిగే వరకూ లోక్ సత్తాపార్టీ అండగా ఉంటుందని భీశెట్టి అన్నారు, సుగర్ ఫ్యాక్టరీ ఎండీ తో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని జేసి హామీ ఇచ్చారని భీశెట్టి విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చోడాకుల సూర్యనారాయణ, భీశెట్టి ఆధిబాబు,పిన్నింటి కృష్ణవర్మ,రామారావు,తదితరులు పాల్గొన్నారు.

ఖాదర్ బాబా చందనోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న విద్యాసాగర్

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్ : ఖాదర్ బాబా 66వ చందానోత్సవం కార్యక్రమాన్ని గత మూడు రోజులనుండి చందానోత్సవ కార్యక్రమం ముత్తవల్లి ఖాలీలుళ్ల షరీఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు విద్యాసాగర్ మరియు నాయకులు కార్యకర్తలు హాజరై బాబా గారి ఆశీస్సులను దీవెనలు పొందారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబాగారి యొక్క కార్యక్రమానికి తెలంగాణ ఆంధ్ర రాష్ట్రం ఒరిస్సా మహారాష్ట్ర నుండి అనేకమంది ఆశీస్సు జనానికి హాజరై బాబా గారి ఆశీస్సులు పొందుతారు కార్యక్రమం హాజరైన ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైనటువంటి ఆశీస్సులు ఉంటూ మరి మన భారతదేశంలో ఉండే 140 కోట్ల భారత ప్రజలపై వారి యొక్క దివ్యమైన ఆశీస్సులు ఉండాలని మనసా వాక్ష కోరుకుంటూ ఈ చందనోత్స కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమం ఈ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అనేక సీనియర్ నాయకులు కూడా హాజరై బాబా గారి ఆశీస్సులు పొందారు కార్యక్రమం 66వ చందన కార్యక్రమంగా రూపొందుతూ రానున్న భవిష్యత్తులో కూడా వారి యొక్క దివ్యమైన ఆశీస్సులు అందరి మీద ఉండాలని మనసా వాచా కోరుకుంటున్నాను అని అన్నారు.

మామిడి రైతులకు సస్యరక్షణ చర్యల మీద శిక్షణ

ఉద్యానవనాధికారి పద్మ

విశాలాంధ్ర-లక్కవరపుకోట : మామిడి రైతులకు సస్యరక్షణ చర్యల మీద శిక్షణ నిర్వహించినట్లు కొత్తవలస, లక్కవరపు కోట, వేపాడ మండలాల ఉద్యానవన శాఖ అధికారి బి పద్మ తెలిపారు. మంగళవారం మండలంలోని గనివాడ , మల్లి వీడు గ్రామాలలో రైతులకు ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ గురించి తెలపడం జరిగిందని, అదేవిధంగా రబీలో వేసిన పంటలకు పంట నమోదు ఈ కేవైసీ చేసుకోవాలని తెలపడం జరిగిందన్నారు. రైతులందరికీ గ్రామాలలో మీ రైతు సేవ కేంద్రాలలో ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ చేసి గుర్తింపు జనరేటర్ చేసే కార్యక్రమం జరుగుతుంది ఇది రైతులందరూ ఎక్కడ ల్యాండ్ ఉన్న ఎన్ని గ్రామాలలో భూమి ఉన్న ఒకే గుర్తింపు అనేది జనరేట్ చేస్తారని ఈ గుర్తింపు అనేది కేంద్ర రాష్ట్ర పథకాలకు అన్నిటికీ ఇది కచ్చితంగా ఉండాలి అని తెలిపారు ఈ కార్యక్రమం అందరూ ఉపయోగించుకొని తొందరగా మీ దగ్గరలో ఉన్న రైతు భరోసా కేంద్రానికి వెళ్లి గుర్తింపు పొందాలని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది మామిడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను ఎంఈఓ సందర్శన

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని చామలాపల్లి, దబిరాజు పేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖాధికారి పి.బాల భాస్కరరావు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాటశాల పరిసరాలు తరగతి గదులు, టాయిలెట్స్,వంటగది,డ్రింకింగ్ వాటర్ సిస్టమ్,కిచెన్ గార్డెన్ మొదలగునవి పరిశీలించారు. అంతరం విద్యార్థులతో తెలుగు, ఇంగ్లీష్ చదివించడం రాయించడం అంకెలు, సంఖ్యలు,చతుర్విద ప్రక్రియలు, షేప్స్, వర్క్ బుక్స్ మొదలగునవి పరిశీలించి సంతృప్తం వ్యక్తం చేశారు.

పశు సంవర్ధక శాఖ ఉపసంచాలకులు ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-డెంకాడ : మండలంలోని నాతవలస గ్రామీణ పశు వైద్యశాలను విజయనగరం పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు డా. దామోదర్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన రికార్డులను తనిఖీ చేసి వైద్యం కోసం వచ్చిన రైతులతో ముచ్చటించి వారి సమస్యలు మరియు వినతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లిమర్ల నియోజకవర్గ శాసన సభ్యురాలు లోకం మాధవి చొరవ తో శిథిలావస్థలో ఉన్న పురాతన భవనం కి బదులుగా గ్రామీణ పశు వైద్య శాల కొరకు నూతన భవనం మంజూరు కొరకు నిధులు విడుదల చేయించినట్లు మరియు మూడు మండలాలలో ఇతర పశు వైద్య శాలలు మరమ్మత్తులు కొరకు కూడా అనుమతులు పొందినట్లు తెలియజేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భోగాపురం సహాయ సంచాలకులు ఉమా శంకర్ మహాపాత్రో మరియు డెంకాడ పశు వైద్యులు డా.కె సంతోష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిభావంతులైన పిల్లలను గుర్తించేందుకు డోర్ టు డోర్ సర్వే

విశాలాంధ్ర-రాజాం : విభిన్న ప్రతిభావంతులయిన పిల్లలను గుర్తించి వారి వివరాలను సేకరించడములో భాగముగా మండల న్యాయ సేవా సంస్థ, రాజాం ఆధ్వర్యంలో రాజాం, రేగిడి ఆమదాలవలస, సంతకవిటి మండలాలలో ఈనెల 24వ తేదీవరకు డోర్ టు డోర్ సర్వే జరుగుతుందని మండల న్యాయ సేవా సంస్థ అధ్యక్షులు, సీనియర్ సివిల్ జడ్జి కె.శారదాంబ తెలియజేశారు. ఈ సర్వేలో విభిన్న సామర్థ్యం గల విభిన్న ప్రతిభావంతులైన పిల్లలను గుర్తించడముతోపాటుగా వారికి స్క్రీనింగ్ టెస్టు నిర్వహించడము, వారికి అందుతున్న వైద్య సహాయం తదితర వివరాలను సేకరించడం జరుగుతుందని, వారి అవసరాలను గుర్తించి ఆ వివరాలను కూడా సేకరించడము జరుగు తుందని తెలియజేశారు. ఈసర్వేలో ప్యానెల్ న్యాయవాదులు, ప్యార లీగల్ వాలంటీర్లు, డిఎం&హెచ్ఓ, విజయనగరం నుండి సంబంధిత అధికారులు రాజాం నుండి సూపర్వైసర్లు, అంగన్వాడీ వర్కర్స్ ఇప్పటికే మూడు బృందాలుగా ఏర్పాటుచేసిన సభ్యులు పాల్గొంటారని తెలియజేశారు. కావున పైమండలాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని విభిన్న సామర్థ్యంగల/విభిన్న ప్రతిభావంతులయిన పిల్లల వివరాలను అందజేయాలని కోరారు. ఈ డోర్ టు డోర్ సర్వేలో భాగముగా మూడు బృందాల సభ్యులతో తేదీ 11-02-2025న మధ్యాహ్నం 2.00 గం.లకు స్థానిక కోర్ట్ ఆవరణలో రాజాం మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు సీనియర్ సివిల్ జడ్జి కె.శారదాంబ అధ్వర్యంలో సెన్సిటైజేషన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో బృంద సభ్యులు ఏవిధముగా ఈసర్వే నిర్వహించాలో సూచించడము జరిగింది. అంతేకాకుండా ఈసర్వేలో ప్రోగ్రాం ఆఫీసర్‌గా డాక్టర్ వివిబి సుబ్రహ్మణ్యం ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజాం జూనియర్ సివిల్ జడ్జ్ పి.యెస్.వి.బి. కృష్ణసాయి తేజ, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వివిబి సుబ్రహ్మణ్యం, మూడు బృందాల సభ్యులు పాల్గొన్నారు.

మర్యాదకర ప్రవర్తనతో ప్రజల్లో పోలీసుశాఖ ప్రతిష్టను పెంచాలి : జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లాలో వివిధ పోలీసు స్టేషనుల్లో పని చేస్తున్న పోలీసు అధికారులతో మాసాంతర నేర సమీక్షా సమావేశాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ ప్రజలతో మంచిగా ప్రవర్తించి, పోలీసు శాఖ ప్రతిష్టను పెంచాలన్నారు. పోలీసు స్టేషనుకు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించాలని, వారు స్టేషనుకు ఏకారణంతో వచ్చింది తెలుసుకొని, వారు చెప్పే విషయాలను శ్రద్ధగా విని, పరిష్కార మార్గాలను చూపాలని, ఫిర్యాదులను స్వీకరించాలన్నారు. విజిబుల్ పోలీసింగులో భాగంగా ప్రజలు ఎక్కువగా ఉండే ప్రాంతాలను సందర్శించాలని, రాత్రి సమయాల్లో అనుమానస్పదంగా సంచరించే వ్యక్తుల వేలిముద్రలను తనిఖీ చేయాలని, పోలీసు స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలకు అందజేసిన ఎఫ్.పి.బి.చెక్ డివైజ్లను వినియోగించాలని అధికారులను ఆదేశించారు. ఎ.టి.ఎం.లు, బ్యాంకులో చోరీలు జరగకుండా రాత్రి పెట్రోలింగు, గస్తీ నిర్వహించే సమయంలో వాటిని విధిగా సందర్శించి, భద్రతను పర్యవేక్షించి, సెక్యూరిటీ గార్డులను అప్రమత్తం చేయాలన్నారు. దత్తత కానిస్టేబుళ్ళు, ఎస్ఐలు, సిఐలు, డిఎస్పీలుగా వారి పరిధిలోని గ్రామాలను సందర్శించి, గ్రామస్థులతో మమేకం కావాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలను గుర్తించి, పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. రాత్రి 11గంటల తరువాత సహేతుకరమైన కారణం లేకుండా ఎవ్వరూ పట్టణాల్లో తిరగకుండా చూడాలని, అటువంటి వ్యక్తులను స్టేషనుకు తరలించి, కౌన్సిలింగు చేయాలని, వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని అధికారులనుఆదేశించారు. మార్చి మాసంలో జరగబోయే నేషనల్ లోక్ అదాలత్లో ఎక్కువ కేసులు డిస్పోజ్ అయ్యే విధంగా ఇప్పటి నుండి ప్రణాళికలు రూపొందించుకొని, పని చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. నేరాల నియంత్రణలో సిసి కెమెలు చాలా కీలకమని, ప్రతీ పోలీసు స్టేషను పరిధిలో నేరాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో సిసి కెమెరాలను స్థానికుల సహకారంతో ఏర్పాటుచేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలు ఎక్కువగా గుమిగూడే పండగలు, తిరునాళ్ళలో డ్రోన్స్‌ను వినియోగించి, పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తుండాలన్నారు. నాన్ బెయిలబుల్ వారంట్లను ఎగ్జిక్యూట్ చేయాలని, ఇందుకు ప్రత్యేక బృందాలను నియమించి, చర్యలు చేపట్టాలన్నారు. జాతీయ, రాష్ట్రీ రహదారులపై ఎటువంటి ట్రాఫిక్ అంతరాయాలు కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. హిట్ అండ్ రన్ కేసుల్లో బాధితులకు నష్ట పరిహారం మంజూరు చేసేందుకు ఆర్డీఓ కార్యాలయంలో బాధితులు దరఖాస్తు చేసే విధంగా చూడాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. వివిధ విధులను సమర్ధవంతంగా నిర్వహించి, గంజాయి, చోరీలు నియంత్రించుటలోను, లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులను డిస్పోజ్ చేయుటలోను, దర్యాప్తు కేసులను తగ్గించుటలోను, నిందితులకు న్యాయస్థానంలో శిక్షలు పడే విధంగా చేయుటలోను, సిసిటిఎన్ఎస్లో కేసుల వివరాలను సకాలంలో అప్లోడ్ చేయుటలో ప్రతిభ కనబర్చిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసా పత్రాలను ప్రదానం చేసారు. ఈ నేర సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, బొబ్బిలి డిఎస్పీ జి.భవ్యరెడ్డి, చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు, డిటిసి డిఎస్పీ ఎం. వీరకుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రఘురాం, న్యాయ సలహాదారులు వై.పరశురాం, పలువురు సిఐలు, ఆర్ఐలు, వివిధ పోలీసు స్టేషనుల్లో ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీని వీడి టీడీపీలో చేరిన 60 కుటుంబాలు

విశాలాంధ్ర-బొబ్బిలి : మండలం రాముడువలస గ్రామం, ఎస్సీ కాలనీ నుండి 60 కుటుంబాలు వైసీపీని వేడి టీడీపీలో చేరారు. మంగళవారం బొబ్బిలి కోటలో చింతాడ జయప్రదీప్ కుమార్ , చింతాడ దేవిడ్ ఆధ్వర్యంలో వీరంతా ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) సమక్షంలో తెలుగుదేశం కండువాలు కప్పుకున్నారు. పార్టీ లో చేరిన నాయకులు కూటమి ప్రభుత్వం పేద మధ్యతరగతి ప్రజలు అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళాలని కోరారు.

నాబార్డు నిధులతో చేపట్టిన పనులు మార్చిలోగా పూర్తిచేయాలి

మత్స్యశాఖకు మంజూరైన నిధులతో జెట్టీల నిర్మాణం చేపట్టాలి
కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదేశాలు

విశాలాంధ్ర-విజయనగరం కంటోన్మెంట్ : జిల్లాలో జాతీయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నబార్డు) ఆర్థిక సహాయంతో గ్రామీణ మౌళిక సదుపాయాల అభివృద్ధి నిధి(ఆర్.ఐ.డి.ఎఫ్) కింద ప్రాజెక్టులు చేపట్టిన ప్రభుత్వ శాఖలు ఆయా పనులను త్వరగా పూర్తిచేసి సంబంధిత పనులపై నివేదికలను నబార్డు అధికారులకు వెంటనే అందజేయాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదేశించారు. జిల్లాలో నబార్డు - ఆర్.ఐ.డి.ఎఫ్. నిధులతో చేపట్టిన పనులపై కలెక్టర్ ఆ బ్యాంకు అధికారులు, సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులతో మంగళవారం సమీక్షించారు. జిల్లాలో పది ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో రూ.926.60 కోట్ల అంచనా వ్యయంతో 203 ప్రాజెక్టులను చేపట్టగా, వీటిలో నబార్డు నుంచి ఆర్.ఐ.డి.ఎఫ్. కింద రూ.636.35 కోట్ల నిధులను కేటాయించడం జరిగిందని నబార్డు ఏ.జి.ఎం. నాగార్జున తెలిపారు. ఇందులో రూ.423.06 కోట్లు ఆయా ప్రభుత్వ శాఖలు ఖర్చుచేయడం జరిగిందని వివరించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలు నబార్డు నిధులతో చేపట్టిన రోడ్లు, స్కూలు భవనాలు, ఆసుపత్రులు, అంగన్ వాడీ భవనాలు, అగ్రిల్యాబ్‌లు తదితర మౌళిక వసతుల ప్రాజెక్టులు, వాటి ప్రస్తుత స్థితిపై కలెక్టర్ సమీక్షించారు.మత్స్యశాఖ ఆధ్వర్యంలో రూ,25.65 లక్షలతో పనులు మంజూరైనప్పటికీ చేపట్టనందున ఆ నిధులను వినియోగించి పూసపాటిరేగ, భోగాపురం మండలాల్లో మత్స్యకారులకు ఉపయోగపడే విధంగా రెండు ఫిషింగ్ జెట్టీల నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని మత్స్యశాఖ డి.డి. నిర్మలాకుమారి, విద్య, సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ అధికారి డివిఎన్ మూర్తిలను ఆదేశించారు. బి.సి.రెసిడెన్షియల్ స్కూల్ భవనాల నిర్మాణం పూర్తయినప్పటికీ బిల్లులు చెల్లించలేదని సంక్షేమ ఇంజనీరింగ్ విభాగం ఇ.ఇ. వివరించారు. ఇదే విషయాన్ని బ్యాంకుకు నివేదించాలని కలెక్టర్ సూచించారు. రెండు సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలల భవనాలు చేపట్టి పూర్తిచేయడం జరిగిందని, బిల్లులు కూడా చెల్లించామని తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లా నియోజకవర్గ స్థాయిల్లో ఏడు ల్యాబ్ ల నిర్మాణం పోలీసు గృహనిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టగా జిల్లా స్థాయి ల్యాబ్ మినహా మిగిలిన పనులన్నీ పూర్తిచేయడం జరిగిందని వ్యవసాయశాఖ జె.డి. వి.టి.రామారావు తెలిపారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా ఏడు రోడ్ల పనులను మంజూరు చేయగా వీటిలో ఒక రోడ్డు పని పూర్తయ్యిందని, నాలుగు పనులు జరుగుతున్నాయని, మరో పని కాంట్రాక్టు సంస్థకు అప్పగించాల్సి వుందని ఎస్.ఇ. శ్రీనివాస్ వివరించారు. వేపాడ మండలంలో సోంపురం-అతవ రోడ్డు పనిని మార్చి 15లోగా పూర్తిచేసి కాంట్రాక్టరుకు బిల్లు చెల్లించాలని కలెక్టర్ ఆదేశించారు. తెర్లాం మండలంలోనే మూడు రోడ్ల నిర్మాణాన్ని రూ.6.05 కోట్లతో చేపట్టామన్నారు. వైద్య ఆరోగ్య ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన ఆసుపత్రుల నిర్మాణం పనులు దాదాపుగా పూర్తయ్యాయని మార్చి నాటికి పెండింగ్ పనులు కూడా పూర్తిచేయడం జరుగుతుందని ఇ.ఇ. వివరించారు. సమగ్రశిక్ష ఆధ్వర్యంలో చేపట్టిన పాఠశాల అదనపు భవనాల పనులకు సంబంధించి గత ప్రభుత్వ హయాంలో ఏనిధుల నుంచి కేటాయించారో స్పష్టత లేనందున ఎన్ని పాఠశాల భవనాలు నిర్మిస్తున్నదీ సమాచారాన్ని ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ నీటిసరఫరా, మహిళాశిశు అభివృద్ధి సంస్థ ద్వారా చేపట్టిన పనులపై కూడా కలెక్టర్ సమీక్షించారు. సమావేశంలో గ్రామీణ నీటిసరఫరా ఎస్.ఇ. కవిత, సమగ్రశిక్ష, మహిళాశిశు అభివృద్ధి శాఖ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఈనెల 15న అయోధ్య బాలక్ రామ మందిర శంకుస్థాపన

కుసుమంచి సుబ్బారావు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఈనెల 15వ తేదీన శ్రీశ్రీశ్రీ అయోధ్య బాలక్ రామ మందిర శంఖుస్థాపన మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు బాలక్ రామ్ మందిర్ ట్రస్ట్ అధ్యక్షులు కుసుమంచి సుబ్బారావు తెలిపారు. నగరంలోని మయూరి కూడలి వద్దనున్న ఆయన తన నివాసంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ట్రస్ట్ సభ్యులతో కలిసి ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ. ఈనెల 15వ తేదీ శనివారం ఫూల్ బాగ్ కాలనీ, పీజీ కళాశాల రోడ్డులో ఉన్న శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఆవరణలో ఉదయం 9 గంటల 54 నిమిషాలకు శ్రీశ్రీశ్రీ అయోధ్య బాలక్ రామ మందిర శంకుస్థాపన మహోత్సవము నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం 11గంటల నుండి 12:30 వరకు భీమిలి శ్రీరామ్ నికేతన్‌కి చెందిన శ్రీరామకృష్ణానంద చే శ్రీమద్రామాయణము-భారతీయ తత్వముపై ఆధ్యాత్మిక ప్రవచనం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం 12:30 నుంచి 2 గంటల వరకు అన్న సమారాధన మరియు రెండు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అఖండ భజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. శ్రీశ్రీశ్రీ అయోధ్య బాలక్ రామ మందిర శంకుస్థాపన మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కుసుమంచి సుబ్బారావు కోరారు. మీడియా సమావేశంలో హిందూ ధర్మ రక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి నందివాడ వేణుగోపాలరావు మరియు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా వుండాలి

జిల్లా ఇన్ఫర్మేటిక్స్ అధికారి నరేంద్ర



విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఆన్ లైన్ సేవలపై తగిన పరిజ్ఞానంతో అప్రమత్తంగా వుండటం ద్వారా మాత్రమే సైబర్ మోసాలకు గురికాకుండా సురక్షితంగా వుండ గలమని జిల్లా సూచన విజ్ఞాన అధికారి(డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేటిక్స్ అధికారి) ఆర్.నరేంద్ర అన్నారు. ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ పరిధిలోని జాతీయ సూచన విజ్ఞాన కేంద్రం(నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్) ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో మంగళవారం సురక్షిత ఇంటర్నెట్ దినోత్సవం నిర్వహించారు. ప్రతి ఏటా ఫిబ్రవరి రెండో మంగళవారం సురక్షిత ఇంటర్నెట్ దినోత్సవంగా(ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్) ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులకు అంతర్జాల సేవలను సురక్షితంగా ఎలా వినియోగించాలనే అంశంపై అవగాహన కల్పించారు. డిజిటల్ గుర్తింపును గానీ, వ్యక్తిగత సమాచారాన్ని అనధికారిక వెబ్‌సైట్లలో షేర్ చేయరాదని, ఒన్‌టైమ్ పాస్‌వర్డు సమాచారాన్ని ఇతరులతో పంచుకోరాదని చెప్పారు. అదేవిధంగా బహిరంగ ప్రదేశాల్లో ఉచితంగా లభించే వైఫై వినియోగంచడం వల్ల మన వ్యక్తిగత సమాచారం తస్కరించే ప్రమాదం వుందని తెలిపారు. తెలియని ఫోన్ నెంబర్ల నుంచి వీడియోకాల్స్ వచ్చినపుడు స్పందించరాదని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఎప్పటికప్పుడు డిజిటల్ సేవలపై అవగాహన పెంచుకుంటూ సైబర్ మోసాలకు గురికాకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి వి.టి.రామారావు, సిపిఓ పి.బాలాజీ, జె.ఎన్.టి.యు. అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీకాంత్, ఇన్ఫర్మేటిక్స్ అధికారి ఏ.బాలసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

పైడితల్లి అమ్మవారికి మాజీ ఎమ్మెల్యే పసుపు కుంకుమలు సమర్పణ

విశాలాంధ్ర-డెంకాడ : డెంకాడ మండలం జొన్నాడ గ్రామ దేవత శ్రీ శ్రీ పైడితలమ్మ వారి పండుగ సందర్భంగా అమ్మవారికి సతీ సమేతంగా పసుపు కుంకుమలు చెల్లించుకున్న నెల్లిమర్ల నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు శ్రీ బడ్డుకొండ అప్పలనాయుడు.

గురువాం సచివాలయాన్ని ఎంపిడిఓ సందర్శన

విశాలాంధ్ర-రాజాం : రాజాం మండలం గురవాం గ్రామంలోని సచివాలయాన్ని ఎంపిడిఓ వావిలపల్లి. శ్రీనివాసరావు మంగళవారం సందర్శించారు. ప్రతీ రోజు ఉదయం వేళకు విధులకు హాజరవ్వాలని, అలాగే సాయంత్రం ఏ ఒక్కరు ముందుగా ఇళ్లకు వెళ్లరాదని చెప్పారు. తప్పనిసరిగా అటెండెన్స్ రిజిష్టర్లో ఉద్యోగులు వచ్చే సమయం, విధులు ముగించి వెళ్లే సమయం రాయాలని ఆదేశించారు. గ్రామంలో ఇప్పటికీ పెండింగ్ లో ఉన్న 110 మంది హౌసెరీల్డ్ జియో సర్వే, మిస్సింగ్ సిటిజన్ డేటా ఎంట్రీ త్వరగా పూర్తి చేయాలన్నారు.

ఘనంగా దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర-రాజాం : పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు, సారథి నీటి సంఘం డైరక్టర్ మిత్తిరెడ్డి మధుసూధనరావు మహానీయుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దీనదయాళ్ ఉపాధ్యాయ గొప్ప ఆర్థికవేత్త, భారతీయ తత్వవేత్త అని పేర్కొంటూ, ఆ మహానీయుని స్ఫూర్తిగా తీసుకొని ప్రతీ ఒక్కరు ముందడుగు వేయాలని కోరారు.

రైతులకు భూ ఆధార్ తప్పనిసరి

వ్యవసాయ అధికారి పి.నిర్మల

విశాలాంధ్ర-డెంకాడ : భూ ఆధార్ అనేది ప్రతి యొక్క రైతు కూడ నమోదు చేసుకోవాలి (సాగు చేసిన చేయకున్నా), కౌలు రైతులు కూడ నమోదు చేసుకోవచ్చు (సరిపడ డాక్యుమెంట్స్ పొందుపరచిన వారికి మాత్రమే భూఆధార్‌కి అర్హులవుతారని డెంకాడ మండల వ్యవసాయ అధికారి పీ నిర్మల అన్నారు మంగళవారం డెంకాడ రైతు భరోసా కేంద్రంలో రైతులకు భూ ఆధార్ సలహాలు సూచనలు దాని ఉపయోగాలు గురించి దానికి కావలసిన డాక్యుమెంట్స్ తదితర వివరాలను రైతులకు తెలియజేశారు. దీనికి సంబంధించిన వివరాలు రైతు తీసుకు రావాల్సిన డాక్యుమెంట్స్ జిరాక్స్ తీసుకురావాలని తెలిపారు.

1. ఆధార్ కార్డు
2. 1బి (ప్రస్తుతం మాత్రమే)
3. బ్యాంక్ పాస్ బుక్
4. ఆధార్ కు లింక్ అయి ఉన్న ఫోన్(నెంబర్ ఉంటే సరిపోదు ఫోన్ అందుబాటులో ఉండాలి)
5. రైస్ కార్డు

కౌలు రైతులు తీసుకురావాల్సిన పత్రాలు

1. ఆధార్ కార్డు (భూ యజమాని మరియు కౌలు చేస్తున్న వారిది)
2. కౌలు కార్డు (గత కాలం లో ఈ సి ఆర్ సి కార్డు జారీ చేసింది)
3. బ్యాంక్ పాస్ బుక్
4. రైస్ కార్డు

ఇకపై రైతుకు అందే ఏ పథకం అయిన ఈ భూ ఆధార్ ఉంటేనే వర్తిస్తుంది కావున ఆలస్యం చేయక రైతు సేవ కేంద్రం పరిధి లో గల రైతులు అందరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె రైతులను కోరారు.

అంగన్వాడీ చిన్నారులకు వితరణ

విశాలాంధ్ర-భోగాపురం : మండలంలోని ముక్కాం-2 అంగనవాడి కేంద్రానికి దాతలు స్టీల్ కంచాలు, గ్లాసులు మంగళవారం అందజేశారు. గ్రామానికి చెందిన కోణాల మహేష్ కుమార్, నవ్య భాను దంపతుల కుమారుడు పుట్టినరోజు సందర్భంగా అంగన్వాడి విద్యార్థులకు వీటిని అందజేశారు. ఐసిడిఎస్ కార్యాలయంలో ఏ సి డిపి ఓ సత్యవతి అంగన్వాడి విద్యార్థులకు అందజేశారు. అంగన్వాడి టీచర్ కొర్లమ్మ, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

జ్యూయిలరీ షాపు యజమాని ఇంట్లో జరిగిన భారీ చోరీని చేధించిన పోలీసులు

- దొంగిలించిన 45 తులాల బంగారు ఆభరణాలను రికవరీ చేసిన పోలీసులు
- క్రియా-శీలకంగా పని చేసిన పట్టణ సీఐ సతీష్‌కుమార్ సిబ్బందికి అభినందన
- ప్రశంసాపత్రాలను అందజేసిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,
- ముగ్గురు నిందితులు అరెస్టు, పరారీలో ఉన్న ప్రధాన నిందితుడి గురించి గాలింపు

విశాలాంధ్ర-బొబ్బిలి : బొబ్బిలి పట్టణం చిన బజారులో ఫిబ్రవరి 1న రాత్రి జరిగిన చోరీ కేసును చేధించి, చోరీకి సహకరించిన ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, చోరీ చేసిన 45 తులాల బంగారు వస్తువులను రికవరీ చేసినట్లుగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఫిబ్రవరి 11న నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ బొబ్బిలి పట్టణంకు చెందిన జ్యూవలరీ షాపు యజమాని అయిన గ్రంధి రవి కుమార్ ఫిబ్రవరి 2న బొబ్బిలి పోలీసులకు ఫిర్యాదు చేశారు , తన ఇంటి తాళం గుర్తుతెలియని వ్యక్తులు పగలగొట్టి, ఇంటిలోకి ప్రవేసించి, బంగారు పద్దాణం, బంగారు గాజులు, బంగారు గొలుసులు, బంగారు బ్రాస్లెట్లు మరియు ఇతర బంగారు వస్తువులు (మొత్తం 45 తులాలు, విలువ రూ.10.50 లక్షలు) చోరీకి పాల్పడినట్లుగా తెలపగా, బొబ్బిలి పట్టణ సీఐ సతీష్ కుమార్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టామన్నారు. ఈ కేసును చేధించడానికి సిఐ కే.సతీష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. విచారణలో

పలు ఆధారాలను సేకరించి, నిందితులను కోసం తీవ్రంగా గాలింపు చర్యలు చేపడుతుండగా వచ్చిన సమాచారంతో (ఎ-2) బొబ్బిలి మండలం గున్నతోట వలసకు చెందిన పెంకి శ్రీనివాసరావు (37 సం.లు) (ఎ-3) పాత

బొబ్బిలికి చెందిన బత్తుల సర్వేశ్వరరావు (32) (ఎ-4) ఎచ్చెర్ల మండలం ముద్దాడ గ్రామానికి చెందిన ముద్దాడ నరసింగరావు (33) అనే ముగ్గురు వ్యక్తులను అదుపులోకి విచారణ చేసినట్లు గా తెలిపారు. విచారణలో నిందితులు పేకాట మరియు ఇతర చెడు వ్యసనాలకు అలవాటు పడినట్లు, ఈ క్రమంలో పాత నేరస్థుడు అయిన సీతానగరం మండలం, జోగింపేట గ్రామానికి చెందిన (ఎ-1) పోలా భాస్కరరావుతో పరిచయం అయినట్లు, దొంగతనాలు చేసేందుకు ఇల్లు చూపిస్తే, చోరీ చేసిన వస్తువుల్లో వాటా ఇచ్చేందుకు వీరి మధ్య ఒప్పందం కుదిరిందన్నారు. నిందితులు (ఎ-2) పెంకి శ్రీనివాసరావు (ఎ-3) బత్తుల సర్వేశ్వరరావు ఇరువురు పోలా భాస్కరరావుకు చోరీ చేసేందుకు ఫిర్యాదిఇంటిని చూపించగా, పలుమార్లు రెక్కీ నిర్వహించి, చివరకు ఫిబ్రవరి 1/2న రాత్రి (ఎ-1) పోలా భాస్కరరావు ఫిర్యాది ఇంటిలోకి ప్రవేసించి, దొంగతనంకు పాల్పడ్డారన్నారు. (ఎ-1) పోలా భాస్కరరావుకు పరిచయం ఉన్న పాత నేరస్థుడు అయిన (ఎ-4) ముద్దాడ నర్సింగరావు సహకారంతో దొంగిలించిన బంగారు వస్తువుల్లో కొన్నింటిని కరిగించి, కడ్డీలుగా మార్చినాడన్నారు. (ఎ-2) శ్రీనివాసరావు (ఎ-3) బత్తుల సర్వేశ్వరరావు, (ఎ-4) ముద్దాడ నర్సింగరావులు దొంగిలించిన వస్తువులను అమ్మేందుకు రాయగడ వెళ్ళేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులకు పట్టుబడ్డారని జిల్లా ఎస్పీ తెలిపారు. పరారీలో ఉన్న (ఎ-1) పోలా భాస్కరరావు గురించి గాలిస్తున్నట్లు, అతడిని కూడా త్వరలో పట్టుకుంటామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

ఎ-1 పోలా భాస్కరావుపై ఇప్పటికే 17 చోరీ కేసులు, ఎ-4 ముద్దాడ నర్సింగరావుపై 13 చోరీ కేసులు ఉన్నాయని, ఇరువురు పాత నేరస్తులేనని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ కేసులో క్రియాశీలకంగా పని చేసిన బొబ్బిలి పట్టణ సీఐ కే.సతీష్ కుమార్, ఎస్ఐ ఆర్.రమేష్ కుమార్, ఎఎస్ఐ బి.వి.రమణ, కానిస్టేబుళ్ళు ఎస్. రామారావు, యు.శ్రీరాములు, ఎస్.శ్రీహరి,అప్పారావు లను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించి, ప్రశంసా పత్రాలను అందజేసారు.

ప్రసాదం విక్రయాలకు వేలం పాట

విశాలాంధ్ర-వంగర : మండలంలో సంగాం సంగమేశ్వర ఆలయం వద్ద జరగనున్న మహా శివరాత్రి సందర్భంగా జాతరలో భక్తుల కోసం ప్రసాదం విక్రయించే వారిని వేలం పాట ద్వారా ఎంచుకొన్నారు. ఈ ప్రసాదం పాట రూ.97500యలకు దక్కించుకున్నారు. మంగళవారం పవిత్ర త్రివేణి సంగమంలో వద్ద వెలసిన సంగమేశ్వర స్వామి వారి దేవాలయం ఆవరణలో జరిగిన ప్రసాదం పాటను ఆ గ్రమానికి చెందిన బోద్రోతు పరమేసు నాయుడు ఈపాట నుదక్కించుకున్నారు. ఈ నెల 26 నుంచి మార్చి 4వరకూ ఇక్కడ మహా శివరాత్రి జాతర జరగ నుంది. జాతర తో సహ మహోత్స వాలుకూడా జరగనున్నాయి. జాతరసందర్భంగా వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రసాదం 26 నుండి మార్చి 4వరకు విక్రయించనున్నారు. భక్తులకోసం ఈ ప్రసాదంలో భాగంగా సంగమేశ్వర స్వామి వారి ప్రసాదం లడ్డు 80 గ్రాములు రూ.15యలకు, 150 గ్రాముల పులి హెూర ప్యాకెట్ రూ. 10, యలు రేటున విక్రయించాలని నిర్ణయిస్తూ ఈవేలంపాటను ప్రతీ ఏడాది నిర్వహిస్తుంటారు. ఈ రోజు సంగమేశ్వరుని వద్ద ఆలయ ఈఓ. శ్యామలరావు,శివాలయ చైర్ మెన్ బోను ఆనందరావు,గ్రామపెద్దలు సమక్షంలో ప్రసాద వేలం పాట నిర్వహించారు. ఈ పాటలో పలువురు పాల్గొన్నప్పటకీ హెచ్చు పాటదారు అయిన బొద్రోతు పరమేసునాయుడు రూ. 97,500 యలకు దక్కించు కున్నారు. ఈ కార్యక్రమంలొ ఈఓ. శ్యామలరావు, మాధవరావు, ఆలయ కమిటీ చైర్మఎన్ బి.ఆనంద రావు సంగాం గ్రామ పెద్దలు బోద్రోతు శ్రీనివాసరావు అలయ ప్రధాన అర్చకులు సిద్ధాంతం గణపతిరావు,ఎస్. పకీరు తదితరులు పాల్గొన్నారు.

హరాహోరీగా సాగిన ఎడ్ల పరుగు పందెం

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని చిన గుడిపాల గ్రామదేవత శ్రీపరదేశమాంబ తీర్థ మహెూత్సవం సందర్భంగా రెండవరోజు మంగళవారం ఏర్పాటుచేసిన ఎడ్ల పరుగు పందెం హరాహోరీగా సాగింది. శ్రీపరదేశి మాంబ అమ్మవారి తీర్థ మహెూత్స వాన్ని పురస్కరించుకొని డిసిసిబి చైర్మన్ వేచలపు వెంకట చిన రామనాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎడ్ల పరుగు పందెంలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి జై వీరాంజనేయ దేవరాపల్లి వారికి,రెండవ బహుమతి శ్రీ మరిడిమాంబ వావిలపాడు వారికి,3వ బహుమతి జై దర్శిని తుమ్మకాపల్లి వారికి, నాలుగవ బహుమతి శ్రీ వేతాంశనాయుడు దేవరపల్లి వారికి,

5వ బహుమతి పరవాడ నాయుడు అర్జునగిరి వారికి,ఆరవ బహుమతి పోలిపర్తి రామనాయుడు కలగాడ వారికి, 7వ బహుమతి వంటకు సూరి నారాయణ వేపాడవారికి, 8వ బహుమతి శ్రీ పరదేశిమాంబ చిన గుడిపాల వారికి, తొమ్మిదవ బహుమతి శ్రీ లక్ష్మీనరసింహ దేవరాపల్లి వారికి, పదివ బహుమతి గండి వెంకటరావు వావిలపాడు వారికి సగడు బహుమతులను డిసిసిబి చైర్మన్ వెచలపు వెంకట చినరామనాయుడు,గ్రామ సర్పంచ్ భోజంకి రామానాయుడు, గ్రామ పెద్దలు వేచలపు రామకృష్ణ చేతుల మీదుగా అందజేశారు.

చిన్న తరహా కేబుల్ ఆపరేటర్లపై పెద్ద కేబుల్ ఆపరేటర్లు జులుం

- మానసిక క్షోభకు గురవుతున్న చిన్న కేబుల్ ఆపరేటర్లు
- ప్రభుత్వ కేబుల్ వైర్లను వాడుకుంటున్న పెద్ద కేబుల్ ఆపరేటర్లు
- పట్టించుకోని ప్రభుత్వ ఉన్నతాధికారులు

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని పెద్ద కేబుల్ ఆపరేటర్ల జులుం చిన్న కేబుల్ ఆపరేటర్లకు క్షోభను మిగిలుస్తుంది. మండల కేంద్రం వేపాడ చుట్టుపక్కల గ్రామాల పంచాయతీల్లో కూడా చిన్న కేబుల్ ఆపరేటర్లే ఉన్నారు. వీరంతా 1995 నుండి ఎన్నో ఆటు పోటులు ఎదుర్కొని కేబుల్ నిర్వహణ కాపాడుకుంటూ వస్తున్నారు. ఇదిలా ఉంటే ఈమధ్యకాలంలో పెద్ద కేబుల్ ఆపరేటర్లు చిన్న కేబుల్ ఆపరేటర్లపై కన్నేసి వీటిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తూ వీరిని అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అది కాక పెద్ద కేబుల్ ఆపరేటర్లు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వైర్లను బిఎస్ఎన్ఎల్,బీబీఎన్ఎల్, ఏపీఎస్ఎఫ్ ఎల్,వైర్లను యదేచ్ఛగావాడుకుంటున్నారు. ఇదంతా ప్రభుత్వ అధికారులకు తెలిసే జరుగుతున్న పట్టించుకునే నాథుడే లేకుండా పోయాడని పలు గ్రామాల చిన్న కేబుల్ ఆపరేటర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రం వేపాడ నుండి వీలుపర్తి వెళ్లాం వావిలపాడు చామలాదేవి అగ్రహారం తదితర గ్రామాలకు వెళ్లే ప్రభుత్వ బిబిఎన్ఎల్,ఏపీ ఎస్ ఎఫ్ ఎల్ వైర్లను వీలుపర్తి గ్రామంలో గల మరియమ్మ విగ్రహం వద్ద కనెక్షన్ ఏర్పాటు చేసి నిర్విరామంగా వాడుకుంటున్నారు. దీంతో ఆయా గ్రామాల్లో చిన్న తరహా కేబుల్ కనెక్షన్లు నిర్వహించుకుంటున్న కేబుల్ ఆపరేటర్లు తీవ్ర ఇబ్బందులను

ఎదుర్కొంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలకు సాంకేతిక రంగాన్ని అందించేందుకు ఏర్పాటుచేసిన కేబుల్ నిర్వహణ అక్రమ వినియోగానికి గురికావడం పెద్ద కేబుల్ ఆపరేటర్లు దౌర్జన్యం పెరిగిపోవడంతో చిన్న కేబుల్ ఆపరేటర్లు నలిగిపోతున్నారని వీలుపర్తి గ్రామానికి చెందిన కేబుల్ ఆపరేటర్ గోకాడ సన్నీ బాబు, ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు. దీనిపై సోమవారం జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నించిన సెలవు దినం కావడంతో వచ్చే సోమవారం గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు పెద్ద కేబుల్ ఆపరేటర్ల దౌర్జన్యాలపై చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. లేకుంటే ఈ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు.

తిప్పాని విద్యశ్రీకి జిల్లాస్థాయి ఆన్లైన్(ఈఈఎంటీ-25) ప్రథమ ర్యాంక్

విశాలాంధ్ర-డెంకాడ : మండలంలోని పెదతాడివాడ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న తిప్పాని విద్య శ్రీకి ఇటీవల నిర్వహించిన ఎడ్యుకేషన్ ఏపీపీని మెరిట్ టెస్ట్‌లో (ఆన్ లైన్) జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించింది ఇందుకుగాను అమరావతిలో జరిగిన కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్గా వి విజయరామరాజు చేతుల మీదగా ప్రశంసా పత్రం 5000 రూపాయలు క్యాష్ మరియు జ్ఞాపకను అందుకుంది ఈ సందర్భంగా విద్యశ్రీని విజయనగరం జిల్లా విద్యాశాఖ అధికారి జి.మాణిక్యనాయుడు ఉప విద్యాశాఖ అధికారి కె.వి రమణ ప్రధానోపాధ్యాయులు వివి ఏ నరసింహారావు జిల్లా కోఆర్డినేటర్ బి.రాజేష్ జి.పద్మావతి పాఠశాల చైర్మన్ దత్తులూరి చిరంజీవి రాజు పాఠశాల ఉపాధ్యాయులు విద్యశ్రీని అభినందించారు.

డిపివో, డిప్యూటీ సిఇవోలను కలిసిన కార్యదర్శుల నూతనకార్యవర్గం

విశాలాంధ్ర-విజయనగరం : ఇటీవల నూతనంగా ఎన్నికైన జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం నూతన కార్యవర్గం మంగళవారం జిల్లా పంచాయతీ అధికారి ఎన్. వెంకటేశ్వరరావును, డిప్యూటీ సిఇవో ఆర్. వెంకటరామన్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా వారికి కార్యదర్శులు విదినిర్వహణలో ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా గ్రేడ్ డివియేషన్ ఉన్న కార్యదర్శుల వేతనాలు చెల్లించాలని, 6ఏళ్ళ ఇంక్రిమెంట్లు అర్హత ఉన్నవారికి మంజూరు ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. గ్రేడ్ 5,4,3 వారికి ప్రమోషన్‌లు ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడువై. రమణ, కార్యదర్శిపార్ధసారధి, ట్రెజరర్ టి. వెంకటరావు, ఉపాధ్యక్షుడు ఎం. జగదీష్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు సిహెచ్. ప్రసాద్, ఆర్. శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఈ-పంటల నమోదు తప్పనిసరిగా చేసుకోవాలి

వ్యవసాయ శాఖ ఏడి, ఎన్.కోటేశ్వరరావు

విశాలాంధ్ర-చీపురుపల్లి : పంటలను సాగు చేసుకునే ప్రతి రైతు ప్రభుత్వం అమలు జరుపుతున్న ఈ పంట నమోదులో తప్పనిసరిగా వారి పేర్లను సాగు చేసే వ్యవసాయ రకాలను నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ ఏది ఎన్ కోటేశ్వరరావు తెలిపారు. మంగళవారం నాడు చీపురుపల్లి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో ఇప్పటికీ ఈ పంట నమోదు కార్యక్రమం సరవేగంగా జరుపుతున్నామన్నారు. రైతులు వారీగా వారు సాగు చేసుకుంటున్న వరి మొక్కజొన్న పెసలు మినుములు తదితర పంటలకు సంబంధించి ఈ పంట నమోదులో వివరాలను సేకరించి భద్రపరుస్తున్నామని ఆయన తెలిపారు. ఈ పంటలు నమోదు చేసుకోవడం వలన రైతులకు ప్రభుత్వం నుండి అందవలసిన సౌకర్యాలకు రైతులు అర్హత పొందుతారన్నారు. ఫిబ్రవరి 15 నాటికి ఈ పంట నమోదు కార్యక్రమం డివిజన పరిధిలో పూర్తి కానున్నదని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అదే విధముగా రైతులకు సంబంధించి వ్యవసాయ శాఖ సర్వే జరిపి ఐడి కార్డులను కూడా మంజూరు చేస్తుందన్నారు. ఐడి కార్డు పొందిన ప్రతి రైతు ప్రభుత్వ పథకాలకు, సబ్సిడీలకు, రుణాలకు, పంట నష్టాలకు, ఐడి కార్డు ద్వారా ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోగలరన్నారు, ఐడి కార్డులను పొందగోరే రైతులు తమ ఆధార్కు లింక్ అయినా ఫోన్ నెంబర్లను సర్వే సమయాలలో తమ సిబ్బందికి అందజేయాలన్నారు. ఐడి కార్డులకు సంబంధించిన సర్వే కూడా ఈ నెలాఖరు నాటికి పూర్తి కానున్నదని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అదే విధముగా

రైతులకు మైక్రో ఇరిగేషన్ ద్వారా సబ్సిడీ కల్పించడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. ప్రత్యేకించి మొక్కజొన్న ఆయిల్ ఫామ్ సాగు చేసుకునే రైతులకు బిందు సేద్యం తుంపర సేద్యం ద్వారా ప్రభుత్వ రాయతీలపైన పైపులను,స్ప్రేయింగ్ పరికరాలను ప్రభుత్వం అందజేస్తుంది అన్నారు. మైక్రో ఇరిగేషన్లు పేర్లు నమోదు చేసుకోవలసిన రైతులు తప్పనిసరిగా ఆధార్ కార్డు తో పాటు లింక్ అయిన ఫోన్ నెంబర్ను, భూమికి సంబంధించిన ఆధారాలు అయిన వన్ బి పాసు పుస్తకాలను రైతు సేవ కేంద్రాలలో సమర్పించి మైక్రో ఇరిగేషన్ పథకం కొరకు పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన వివరించారు.

అంధ్ర స్వచ్ఛ దివస్ ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర-బొబ్బిలి :పట్టణ పరిధిలో పరిసరాలు పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ కమీషనర్ రామలక్ష్మి అవగాహన కల్పించారు. అందులో బాగంగా ప్రతి నెల 3వ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ఈనెల 15వ తేదీన ఇంటింటికీ తిరిగి తడి చెత్త, పొడి చెత్తలను వేరుచేసి మున్సిపల్ వాహనానికి అందించాలని ప్రజలను చైతన్య పరచాలని మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి ఆదేశాల మేరకు పట్టణ పరిధిలో గల అపార్ట్మెంట్లు, గ్రూపు హౌస్‌లలో ఇంటింటి చెత్త సేకరణ, తడి చెత్త మరియు పొడి చెత్త లను శాగ్రిగేషన్ చేయు విధానాన్ని వివరించి మరియు అపార్ట్మెంట్లలో ఆన్ సైట్ కంపోస్టింగ్ చేయు విధానం గురించి వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలు, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలతో అవగాహన కల్పించారు.

భూ ఆధార్ చేయించుకోవాలి : వ్యవసాయాధికారి హరికృష్ణ

విశాలాంధ్ర-భోగాపురం : మండలంలోని ప్రతి రైతు వారి భూమిని తప్పనిసరిగా భూ ఆధార్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వ్యవసాయ అధికారి హరికృష్ణ తెలిపారు. ముంజేరు రైతు భరోసా కేంద్రంలో భూ ఆధార్ రైతు రిజిస్ట్రేషన్ ప్రక్రియను మంగళవారం తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రైతు సేవా కేంద్రాల్లో వ్యవసాయ సిబ్బందిని సంప్రదించి భూ ఆధార్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. రైతు ఆధార్ కార్డు జిరాక్స్, వన్ బి, ఆధార్కు లింక్ అయిన ఫోను తప్పనిసరిగా తీసుకువెళ్లాలని కోరారు. ఈ భూ ఆధార్ రిజిస్ట్రేషన్ వలన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకాలు అందుతాయి అన్నారు. పంటలు బీమా లో రాయితీ వస్తుందని తెలిపారు.

భూ ఆధార్ అంటే ఏమిటి, ఎందుకు?

మనుషులకు ఆధార్ సంఖ్య ఉన్నట్లే భూములకు ఆధార్ సంఖ్యా కేటాయిస్తారు. ఈ పథకం కింద, గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని భూములకు 14 అంకెల ప్రత్యేక గుర్తింపు సంఖ్య లభిస్తుంది. దీనిని భూ ఆధార్ (యుఎల్పీఐఎన్)గా గుర్తిస్తారు. ఇందులో భూమి గుర్తింపు సంఖ్యతో పాటు యాజమాన్యం, రైతుల సర్వే, మ్యాపింగ్, రిజిస్ట్రేషన్ చేస్తారు. ఇది వ్యవసాయ రుణాలను సులభంగా పొందడానికి, ఇతర వ్యవసాయ సేవలను సులభతరం చేస్తుంది. భారతదేశ భూ రికార్డులను డిజిటలైజ్ చేయడానికి, ఇంటిగ్రేటెడ్ ల్యాండ్ రికార్డ్స్ మేనేజ్మెంట్ వ్యవస్థను అందించడానికి ప్రభుత్వం 2008లో ప్రతిష్టాత్మక ప్రాజెక్టును ప్రారంభించింది.

గ్రంథాలయానికి పాఠకులు ప్రతిరోజూ వచ్చేటట్టు చూడాలి

విశాలాంధ్ర-రామభద్రపురం : గ్రంథాలయానికి ప్రతిరోజు పాఠకులు వచ్చేటట్టు చూడాలని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి, లక్ష్మీ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో చేపల బజార్ వద్ద ఉన్న గ్రంథాలయమును ఆమె తనకి చేపట్టారు. గ్రంథాలయంలో ఏఏ పుస్తకాలు లభ్యమవు తున్నాయో ఆరా తీశారు. పాఠకులు గ్రంధాలయానికి వస్తున్నారో లేదో ఆరా తీశారు. గ్రంధాలే నిర్వాహకరాలు సత్యవేణి సమయపాలన పాటిస్తుందో లేదని పాటకులను అడిగి తెలుసుకున్నారు. అలాగే రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

గర్భిణీలకు ఉచితంగా భోజన ఏర్పాటు

విశాలాంధ్ర-జామి: మండల కేంద్రమైన జామిలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలవారీ తనిఖీలకు గర్భిణీలు వస్తుంటారు. వారికి స్థానిక సత్యసాయి భజనమండలి వారి సహకారంతో సాయిప్రేమామృతం పేరుతో ఉచితంగా దాతలు భోజన ఏర్పాట్లు చేస్తున్నారు. అందులో భాగంగా ఈనెల భోజనాన్ని మంగళవారం గర్భిణీలకు ప్రముఖ వ్యాపార వేత్త, సత్యసాయి భజనమండలి మాజీ కన్వీనర్, సామాజిక సేవకులు విన్నకోట సీతారామయ్య(నానాజీ) ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సీ వైద్యాధికారి డా. సామ్రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పండిట్ దీనదయాల్‌కు బీజేపీ ఆద్వర్యంలో నివాళి

విశాలాంధ్ర-జామి: పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ్ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం మండల కేంద్రమైన జామిలో భారతీయ జనతాపార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో ఘన నివాళి కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షురాలు రాయవరపు ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో దీనదయాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ దీనదయాల్ ఒక గొప్ప జాతీయ వాది అని, మనవతా వాదానికి మార్గదర్శకుడు అని కొనియాడారు. ఈకార్యక్రమంలో పలువురు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చల్లవానిపేట రాణ రైతు సేవా కేంద్రాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం

విశాలాంధ్ర-జలుమూరు: మండలం చల్లవానిపేట రాణ రైతు సేవ కేంద్రాల పరిధిలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. పొలం పిలుస్తుంది విశిష్టత దాని గుర్తింపు పలు విషయాలను జలుమూరు వ్యవసాయ అధికారి కే సురేష్ భూమి గల రైతులను గుర్తించి ప్రభుత్వం ద్వారా చేకూరేప్రయోజనాలను వ్యవసాయ అధికారి సురేష్ తెలిపారు. పీఎ కిసాన్ అన్నదాత సుఖీభవ పంటల బీమా వడ్డీ రాయితీ పలు అంశాలను వివరించారు. ఆయనతోపాటు రైతు సేవ కేంద్ర సిబ్బంది పలువురు రైతులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను ఎంపీడీవో పరిశీలన

విశాలాంధ్ర- జలుమూరు: గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న జాతీయ ఉపాధి హామీ పనులను సారవకోట మండల అభివృద్ధి అధికారి పి వి విఎం మోహన్ కుమార్ మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఉపాధి కూలీలు పనిచేయాలని పనుల్లో జాప్యం చేయరాదని కూలీలని కోరారు. సంబంధిత సిబ్బంది పనులపై మరింత శ్రద్ధ చూపాలని కోరారు మండలం అలుదు పంచాయతీ మాకు వలస కోతద్ద పనస గ్రామాల్లో జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. ఫీల్డ్ అసిస్టెంట్ వద్ద ఉన్న రికార్డులను పరిశీలించారు ప్రభుత్వ నిధులు ఇస్తున్నందున బాధ్యతగా మనందరం మన గ్రామం పనులని పని చేయాలని సూచించారు.

మూగపురం రోడ్డుకు మోక్షం ప్రజల ఆనందం

విశాలాంధ్ర-జలుమూరు : ఎట్టకేలకు సారవకోట మండలం పెద్దలంబ పంచాయతీ మూగుపురం గ్రామానికి 70 లక్షల రూపాయలతో ఎనిమిది వందల మీటర్ల పొడవు గల తారు రోడ్డు పనులు జరుగు తుండడం ప్రజలు ఆనంద వ్యక్తపరుస్తున్నారు. తెంబూరు, హిరమండలం రోడ్డు నుండి మూగపురం వరకు రోడ్డు నిర్మిస్తున్నారు. మధ్యలో మూడు కల్వర్టు పనులు జరుగు తున్నందున రోడ్డు పనులు కంటే కల్వర్టు నిర్మాణాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. వారం రోజుల్లోగా ఈ రోడ్డు పనులు పూర్తి చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఎన్నో దశాబ్దాలుగా రోడ్డు కోసం ఎదురుచూసిన గ్రామస్తులకు రోడ్డు నిర్మాణం చూసి ఎంతో ఆనంద పడుతున్నారు.